అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..


6లో

చెరువేనా.. చెత్త చెరువా?
వడ్డేపల్లి చెరువు దుస్థితిపై

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -153 ఆదివారం 31 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

## ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

- అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు


2లో

## యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్స్కీ ఫోన్..!


2లో

# మాగంటి మాస్ లీడరే

- ఎన్టీఆర్‌కు పరమ భక్తుడు
- గోపీనాథ్ అకాల మరణం తీరని లోటు
: సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి

-అసెంబ్లీ ఘననివాళి, నేటికి వాయిదా

హైదరాబాద్**ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఉండి ఇటీవల మరణించిన మాగంటి గోపీనాథ్ చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా..ఆయన ఆ నియోజకవర్గంలో మాస్ లీడర్‌గా పేరొందారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఆయన అకాల మరణం సభకు తీరని లోటు అని చెబుతూ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన శనివారం ప్రారంభమయ్యాయి. మిగతా2లో...



## స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్




### తెలంగాణ కేబినెట్ నిర్ణయం

రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు



హైదరాబాద్**ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ– అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. మిగతా2లో...



## కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

- మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్**(ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ మిగతా2లో...

## పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి

సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్**ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో మిగతా2లో...





## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30:**ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

ఎరవుల కొరతపై విమర్శలు

పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



హైదరాబాద్**ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం మిగతా2లో...

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



**/న్యూఢిల్లీ,ఆగస్టు 30:** ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని మిగతా2లో...

## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

- వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
- మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



హైదరాబాద్**ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రం లో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగ జారుడు రాజకీయం చేస్తోందని విమ ర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా మిగతా2లో...

ఆనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

**● అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు**

**వాషింగ్టన్, ఆగస్టు 30:**డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

(మొదటి పేజీ తరువాయి)

జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్‌ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తంగ్రహణ దశలు కలిపితే 5.27గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 ని.లు ఉంటుంది.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్ బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# యూరియా కొరతపై బిఆర్‌ఎస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను రెచ్చగొాడు తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరి యా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళ నకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందో ళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

**● ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!**

**న్యూఢిల్లీ, ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు.శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# మాగంటి మాస్ లీడరే

(మొదటి పేజీ తరువాయి)

సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్‌రెడ్డి..మాగంటి గోపీనాథ్ మృతికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోపీనాథ్ విద్యార్థిగా ఉన్న సమయంలోనే 1983 నుంచి టీడీపీలో చురుగ్గా ఉండేవారనీ, 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని గుర్తుచేశారు. 1987-88లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా, 1988-93 లో జిల్లా వినియోగదారుల ఫోరం బాధ్యులుగా సేవలందించారని తెలిపారు. సినీరంగంలో నిర్మాతగా రాణించారన్నారు. పార్టీలు వేరైనా మాగంటి గోపీనాథ్ వ్యక్తిగతంగా తనకు మంచి మిత్రుడని చెప్పారు. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో ఆయన ఒకరని కొనియాడారు. ఆయన మృతి బాధాకరమని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ%ొ%గోపీనాథ్ మరణం దిగ్భ్రాంతికరమన్నారు. ఆయన మానవతావాది, మృదుస్వభావి, నిజాయితీపరుడు అని కొనియాడారు. ఆయన కుటుంబంతో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సభలో గోపీనాథ్ లేని లోటు కనిపిస్తోందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ సభ్యులు కే.తారకరామారావు(కేటీఆర్) మాట్లాడుతూ%ొ%తమ పార్టీ హైదరాబాద్ నగర అధ్యక్షులుగా ఉన్న గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించాల్సి రావడం బాధాకరంగా ఉందన్నారు. నగరంలో కటౌట్ల కల్చర్ తీసుకొచ్చింది ఆయనేనన్నారు. ఆయన ఆరోగ్య, వ్యక్తిగత, కుటుంబ విషయాలను పెద్దగా ఎవరితోనూ పంచుకునేవారు కాదనీ, నిరంతరం ప్రజా సేవ గురించే ఆలోచించేవారని కొనియాడారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏటా మహిళలకు చీరలను పంచుతూ వస్తున్నారనీ, ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర వ్యాప్తంగా ఆ కార్యక్రమాన్ని విస్తరించామని తెలిపారు. గోపీనాథ్ కుటుంబానికి తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..గోపీనాథ్ మృతి బాధాకరమన్నారు. ఆయన మంచి ఆర్గనైజర్ అని చెప్పారు. అందరితోనూ కలివిడిగా ఉండేవారన్నారు. ఎంఐఎం సభ్యులు బలాల మాట్లాడుతూ..మాగంటి సౌమ్యుడనీ, తన పనితాను చేసుకుంటూ పోయేవాడని గుర్తుచేశారు. సాధారణ జీవితం గడుపుతూ జూబ్లీహిల్స్ ప్రజల మనస్సును వరుసగా మూడుసార్లు గెలిచాడన్నారు. బీజేపీ సభ్యులు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..ఎన్టీఆర్‌ను గోపీనాథ్ ఆరాధించేవారని గుర్తుచేశారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్‌ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు




సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# సమాచార హక్కు చట్టం, ప్రతి పౌరుడికి అవసరం.



రాష్ట్ర సమాచార కమిషనర్ లు





**,మహబూబాబాద్ భ్యూరో/ ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** సమాచారం హక్కు చట్టం ప్రతి పౌరుడికి అవసరమని ,దాని పట్ల అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర సమాచార కమిషన్ గౌరవ కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పివి శ్రీనివాస రావు, మోహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ అన్నారు . శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ పూలే బోకేలతో కలెక్టర్ కార్యాలయంలో వారికి ఘణ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో పోలీస్ గౌరవ వందన సమర్పణ చేశారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలను నాటారు, అనంతరం జిల్లాలోని పిఐఓస్, ఏపీఐఓస్, సంబంధిత అన్ని విభాగాల, అధికారులతోకలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.సమాచార హక్కు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి.

## జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి. నాయిని శ్రీనివాస్ రెడ్డి.



**బయ్యారం/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త):** మండల తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో బయ్యారంలోని పోస్ట్ఆఫీస్ నందు రాహుల్ గాంధీ కి పోస్టు కార్డుల ద్వారా లేఖలు పంపే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో 6 గ్యారంటీలను ప్రకటించడం జరిగిందనీ, ఆరవ గ్యారంటీగా ప్రకటించిన ఉద్యమకారులకి 250 గజాల స్థలం,25,000 వేల ఫెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ నీ అమలు చేయాలని ,ఉద్యమ కారులని గుర్తించడం కోసం ఒక కమిటీ వేయాలని జార్కండ్ తరహాలో ఉద్యమకారులని గౌరవించాలని, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, గతంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు పోస్టు కార్డుల ద్వారా హామీలు అమలు చేయాలని ,రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి 2024 లో పోస్టు కార్డుల ద్వారా కోరడం జరిగింది, ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ని పోస్టు కార్డుల ద్వారా కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు అడిదేల వీరబధ్రం,గౌరవ సలహాధారు వన్నం రామారావు,గౌరవ సలహాధారు నాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మీసాల వెంకటయ్య, కోశాధికారి భీమనపల్లి యాదగిరి,గుండాల శ్రీనివాస్,దిడ్డీ వీరబాబు,బానోత్ శ్రీనివాస్,మోకాళ్ళ విశ్వేశ్వర్ రావు, సంపత్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలి

## శ్రీ కన్నెమూల గణపతికి అష్టోత్తర పూజ

### కుటుంబ సమేతంగా గణనాధునికి పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం







**హనుమకొండ/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలని శ్రీ విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నట్లు కేంద్రఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు.హనుమకొండ 30వ డివిజన్ బాలసముద్రంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్రఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సమేతంగా శ్రీ విఘ్నేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరంవేద పండితులు రేగళ్ల రమేష్ మంత్రోత్సరణలతో గణపతి అష్టోత్తర పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ గణపతి అష్టోత్తర పూజ చేసినవారికి విఘ్నాలు తొలగి తలపెట్టిన కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సీతారాం రెడ్డి, పొన్నాల రామ్ మోహన్,కన్వీనర్ రవీందర్ రెడ్డి, యూత్ సభ్యులు సతీష్, శ్రీరాం, కళ్యాణ్, సాయిరాం, రాకేష్, అశోక్ రెడ్డి , అరవింద్, మహిళ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై కదం తొక్కిన ఉపాధ్యాయులు

## -పిఆర్టియు మధిర డివిజన్ ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**పిఆర్టియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ ధర్నాను జయప్రదం చేయండి బి జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు**

**ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం- జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు**



**మధిర/ఆగస్టు30( జర్నలిస్ట్ వార్త):** పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ (కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీంను) రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబర్ 1 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మధిర డివిజన్ ఆధ్వర్యంలో మధిర మరియు ఎర్రుపాలెం మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తమ నిరసన తెలియజేసారు.

ఈ ర్యాలీ అంబారుపేట ట్యాంకు బండి నుండి ప్రారంభమై ఆర్వి కాంప్లెక్స్ మీదగా రెడ్డి గార్డెన్ కు చేరుకొని అక్కడనుండి వైయస్సార్ సర్కిల్ మీదగా బ్రిడ్జిపై నుండి అంబేద్కర్ సెంటర్ ద్వారా మధిర మెయిన్ రోడ్డు మీదగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు చేరుకొని విజయవంతంగా ముగిసినట్లు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి తెలియజేశారు. ఈ ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని ఈ నూతన పెన్షన్ విధానం ఉపాధ్యాయులు ఉద్యోగులకు శరాఘాతంగా మారిందని నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ అనేక సంవత్సరములుగా నిరసనలు తెలియజేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ పెద్దలు ఎన్నికలకు ముందు తెలంగాణలో సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని రెండు సంవత్సరములు కావొ స్తున్న రద్దు చేయకపోవడంతో సెప్టెంబరు 1 న హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి వేలాది మంది ఉపాధ్యాయులతో మహాధర్నా చేపట్టామని ఈ ధర్నా కార్యక్రమంలో మధిర డివిజన్ నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సింగిల్ శ్రీపాల్ రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు.

మధిర డివిజన్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన మధిర మరియు ఎర్రుపాలెం మండల శాఖలకు, రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులకు జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అర్ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాల్సిందేనని లేకుంటే భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. బైక్ ర్యాలీకి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి ,మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్,

ఎర్రుపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి మదన్మోహన్ రెడ్డి, యం బాబురావు నాయకత్వం వహించగా

రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు , ఎస్.కె మదార్ తూమాటి కృష్ణారెడ్డి, జంగా గురునాథ్ రెడ్డి, జిల్లా బాధ్యులు సిహెచ్ వి రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, ఎస్ సంగిరెడ్డి వి నాగరాజు,

నాయకులు బూసా కోటేశ్వరరావు, కొలగాని ప్రసాదరావు ,పురం సంగారావు,

పిల్లి నరసింహారావు, ఎండి జమీర్, ఎల్ అప్పారావు, కె శాంత బాబు, మల్లెల శ్రీనివాస్, తెల్ల మేకల శ్రీనివాసరావు, పిడిపి జ్యోతి, యం బాబు, రాజా, డి శ్యామలరావు ,చేదే సతీష్ ,టి అజయ్ కుమార్, యం నాగేశ్వరరావు, యం లూఖ్య, అప్పలరాజు రాఘవరావు,నాగ భూషణ్ రెడ్డి, నరసింహారావు,దసత్యనారాయణ రెడ్డి శివకుమార్, అప్పిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సిపిఎస్ ఉపాధ్యాయులు,మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

# విదేశీ వస్తువులు వద్దు..స్వదేశీ వస్తువులే ముద్దు.

## -దేశంలోని ప్రతి పౌరుడు విదేశీ వస్తు బహిష్కరణ చెయ్యాలి.



**బయ్యారం/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** భారత ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ వస్తువులు వద్దు.. స్వదేశీ వస్తువులే ముద్దు పిలుపు మేరకు దేశంలోని ప్రతి పౌరుడు ఒక్క విదేశీ వస్తువును కూడా తన ఇంట్లోకి తీసుకెళ్లకూడదని సంకల్పించుకోవాలని బిజెపి బయ్యారం మండల అధ్యక్ష, కార్యదర్శులు నాయిని శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం వారు పాత్రికేయులతో మాట్లాడారు.గతంలో స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, కరోనా సమయంలో దేశ పౌరులకు ప్రధాని మోడీ ఇచ్చిన అన్ని పిలుపులు విజయవంతం అయిన సంగతి తెలిసిందేనని,తాజాగా అమెరికా వంటి దేశాలు భారత్ పై పెద్ద ఎత్తున ట్యాక్సులు వేస్తుండడంతో.. భారత ప్రజలు కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ మేరకు దేశంలోని ప్రతి పౌరుడు ఒక్క విదేశీ వస్తువును కూడా తన ఇంట్లోకి తీసుకెళ్ల కూడదని సంకల్పం తీసుకోవాలన్నారు.అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు సైతం తమ షాపుల్లో కేవలం స్వదేశీ వస్తువులను మాత్రమే అమ్ముతామని బోర్డులు పెట్టాలని పిలుపునిచ్చారు.అలా గే మేక్ ఇన్ ఇండియా,ఆత్మనిర్భల్ భారత్ మన దేశ బలమని,ఈ స్వదేశీ ఉద్యమం భారత దేశ భవిష్యత్తుకు భరోసానిస్తుందన్నారు.

# గాంజా తో పట్టుబడిన 4గురు వ్యక్తులు , ఓ మైనర్ బాలుడు

## కేసు నమోదు -సిఐ. భూక్యారవికుమార్



**మహబూబాబాద్ భ్యూరో/ ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో డ్రగ్స్ పై ఉక్కు పాదం, మోపాలని జిల్లా ఎస్పీ సుదీర్ రామనాధ్ కేకన్ ఆదేశాల మేరకు శనివారం ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో జగ్గు తండా సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా, ఐదుగురు వ్యక్తులు చెక్ చేయగా వారి వద్ద గాంజా పట్టుబడినట్లు గార్ల, బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ భూక్యా రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4గ గురు వ్యక్తులు ,ఒక మైనర్ బాలుడు,గుండ్ల సాయి, మొక్కల నవీన్ , రేపల్లె సాయి, జనుగు, దిలీప్ పై, కేసు నమోదు చేసి , దర్యాప్తు లో బాగంగా వారిని విచారణ చేయగా, వారి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు .ద్విచక్రవాహనాలు మూడు, చరవాణీలు మూడు, స్వాధీనపరచుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తిరుపతి,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్న దానం





**వర్ధన్నపేట/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం అన్నదాత గా శ్రీ తుమ్మల సాంబలక్ష్మి- ఆనందం కుమారుడు హరీష్ గణేష్ పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జోగుల సంపత్,సభ్యులు రాజశేఖర్,మైదం వెంకటేష్,రంజిత్,చిన్నపెల్లి శ్రీకాంత్,వేల్పుల కార్తీక్, పొన్నాల నాగరాజు( పర్షి),తాండ్ర హరీష్,జోగుల సాయి,అరవింద్,దుప్పెల్లి ప్రశాంత్,తుల్లా శ్రావణ్,సంతోష్,బన్నీ,సాయికిరణ్,ఆదిత్య,సాతుపెల్లి జీవన్,మైదం హరీష్ గ్రామంలోని పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పకృతి వైపరీత్యాలనుండి పంటలను కాపాడండి,,

## -వ్యవసాయ మండల అధికారి తాజుద్దీన్



**ఖమ్మం బ్యూరో/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** పకృతి వైపరీత్యాలనుండి పంటలను కాపాడాలని వ్యవసాయ మండల అధికారి తాజుద్దీన్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గత 5 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటలలో చీడపీడలు ఆశిస్తున్నాయి. వరిలో కాండం కుళ్ళు తెగులు,బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించడం గమనించడం జరిగిందన్నారు. నీటి మట్టానికి ఆనుకున్న పోటాకు పైన నల్లటి చారలతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. దుబ్బులో పిలకలు వాడిపోవడం, పిలకలు కుళ్ళిపోయి చనిపోతాయి. దీని నివారణకు హెక్సాకోనజోల్ 5 ఇ సి లేదా 5 ఎస్. సి 2 మి లీ లేదా వాలిడామైసిన్ 2 మి లీ లేదా ప్రాపికోనజోల్ 1 మి లీ లేదా టెబుకోనజోల్ 1 మి లీ 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిలకల కింది వరకు తడిచేలా పిచికారి చేయాలన్నారు. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించింది. దీనివల్ల ఆకు చివర నుండి క్రింది వరకు తడిసినట్లుగా ఉండి పసుపురంగికి మారి ఆకులు ఎండిపోయి మొక్కలు చనిపోతాయి. దీని నివారణకు తెగులు 5 శాతం కంటే ఎక్కువైతే నత్రజని వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి. తెగులు వ్యాప్తిని అరికట్టుటకు అగ్రిమైసిన్ 0.4 గ్రా. లేదా ప్లాంటమైసిన్ లేదా పోష మైసిన్ 0.2 గ్రాములు 5 నుండి 7 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. డా. టీ సుచరితా దేవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. విచైతన్య , డా. టీ. పావని మరియు శ్రీమతి పి ఎస్ ఎమ్ ఫణిశ్రీ, కృషి విజ్ఞాన కేంద్రం, వైరా , మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్ , ఏ ఈ ఓ త్రివేణి, రైతులు కళ్యాణపు వెంకటేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, నాయుడు శ్రీను,పొనుగుమాటి రమేష్, కళ్యాణపు రాంబాబు,కళ్యాణపు మధు తదితరులు పాల్గొన్నారు

# రవాణా శాఖ చెక్ పోస్ట్ లు ఎత్తివేత







**సత్తుపల్లి/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** చెక్ పోస్ట్ లు ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ముత్తగూడెం, భద్రాద్రి జిల్లాలో పాల్వంచ, అశ్వారావుపేట చెక్ పోస్ట్ లు ఎత్తివేయనున్నారు. పాల్వంచ చెక్ పోస్ట్ 40సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు.కాగా అశ్వారావుపేట, ముత్తగూడెమ్ లలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక ఇవి ఏర్పాటు చేశారు. చెక్ పోస్ట్ లలో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు విపరీతంగా ఆరోపణలు రావడం, రోడ్డు మీద చెక్ పోస్ట్ లు ఉండటం వలన ట్రాపిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# బొగ్గు రవాణాలో 30% శాతం లోడింగ్ స్థానిక లారీలకు ఇవ్వాలి

**సత్తుపల్లి/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి ఓసిలో బొగ్గు రవాణ 30% శాతం లోడింగ్ స్థానిక లారీలకు ఇవ్వాలని లారీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కొండపల్లి రమేష్ రెడ్డి డిమాండ్ చేసారు. సత్తుపల్లి సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు ఉత్పత్తి జేవిఆర్ ఓసి, కిష్టారం ఓపెన్ కాస్ట్ నుంచి రోజుకి సూమారు 50 నుంచి 55 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ రైలు మార్గం ద్వారా.35 - 40.వేల టన్నులు తరలిస్తునాన్రని పేర్కొన్నారు. అధికారుల అండతో ఆంధ్రా బడా కాంట్రాక్టర్ ల ద్వారా ఆర్ సి హెచ్ నుంచి మరో 7-9.వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తరలించడంతో స్థానిక లారీలకు రెండు నుంచి మూడు వేల టన్నుల లోపే లోడింగ్ ఇవ్వడం జరుగుతుందని కొండపల్లి రమేష్ రెడ్డి ఆరోపించారు.



శనివారం కిష్టారం ది లారీ అసోసియేషన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి సంస్థ ఉత్పత్తి చేసిన బొగ్గు లో లోడింగ్ కనీసం 30% స్థానిక లారీలని కోరారు. ఒరిస్సా, కటక్, నుంచి టన్ను సూమారు 3వేలు రూపాయలకే సరఫరా చేస్తుంటే సింగరేణి సంస్థ రూ4,500 రేటు నిర్ణయించడం పట్ల పవర్ ప్లాంట్, సిమెంట్ కంపెనీల నుంచి విముఖత వ్యక్తం అవుతుందని దీంతో స్థానిక లారీలకు లోడింగ్ రవాణా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న పాల్వంచ నవ భారత్ పవర్ ప్లాంట్, సిమెంట్ కంపెనీల సత్తుపల్లి ఓసి నుంచి గత 45 రోజులుగా బొగ్గు రవాణా జరగడంలేదని వెల్లడించారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ ఉన్నత అధికారులు స్పందించి నాణ్యమైన బొగ్గు లారీల రవాణాకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ కొండపల్లి రమేష్ రెడ్డి, మునీర్, దాస్, సూరిబాబు, సర్వేశ్వరరావు, పలువురు లారీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీ తల్లిపై దూషణలు కాంగ్రెస్ సంస్కారహీనతకు నిదర్శనం

**-రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి డిమాండ్**

**హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం**



**హుజురాబాద్/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త)**
బీహార్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను బిజెపి నేతలు తీవ్రంగా ఖండించారు. మోదీ తల్లిని దూషించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల పరాకాష్ట అని విమర్శించారు.ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా దేశానికి ప్రధాని అవడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని మండిపడ్డారు. మోదీ పేదరికంలో నేర్చుకున్న విలువలే ఆయనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, తిప్ప బత్తిని రాజు, అంకటి వాసు, యాల సంజీవరెడ్డి, బోరగాల సారయ్య, మోతే తిరుపతి, కొలిపాక వెంకటేష్, కొడిమ్యాల పవన్, భాస్కర్ యాదవ్, డోరి ఐలయ్య, బిమోజ్ వెంకట్, క్యాష్ వెంకటేష్, మోసం వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే వికలాంగుల, వితంతువుల పెన్షన్లు పెరుగుతాయి

**-హైదరాబాదులో సెప్టెంబర్ 9న జరిగే మహా గర్జనను విజయవంతం చేయండి.**

**-ప్రస్తుత పెన్షన్లు పెంచాలి - కొత్త పెన్షన్లు ఇవ్వాలి.**

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.**



**కల్లూరు/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** వికలాంగుల, వితంతువుల, వృద్ధుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రశ్నించవలసిన ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. మండల కేంద్రంలోని కృష్ణా మాంగో మార్కెట్ యార్డ్ లో సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో వికలాంగుల, వితంతువుల, వృద్ధాప్య పెన్షన్ దారుల మహా గర్జన సనాహక సదస్సు సురేష్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలోకి వచ్చి 20 నెలలు గడిచిన, ఎన్నికల సమయంలో వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిలదీయవలసిన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాడు, జనంలోకి రాడని ఆరోపించారు. సెప్టెంబర్ తొమ్మిదిన హైదరాబాదులో జరిగే మహా గర్జన సభకు వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ వికలాంగుల పెన్షన్ల గురించి పట్టించుకోకపోవడం వల్లనే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాను రాష్ట్రవ్యాప్తంగా పెర్షన్ల పెంపు కోసం, కొత్త పెన్షన్ల మంజూరు కోసం పోరాటం చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం పెన్షన్లను పెంచుతుందని ఎదురు చూడవలసిన అవసరం లేదని, ఆ సమయం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చామని ఇక పోరాటమే పరిష్కార మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసం, ప్రతిపక్ష పార్టీ ల ముఖ్య నాయకుల వైఫల్యం వల్లనే వికలాంగుల పెన్షన్ పెంచడం లేదన్నారు. హైదరాబాదు నుంచి మహా గర్జన ప్రారంభం తర్వాత పెన్షన్లు పెంచటం, కొత్త పెన్షన్లు ఇవ్వటమో తేలిపోతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ లో వదలడు అని విమర్శించారు. ఆనాడు ఎమ్మార్పీఎస్ పోరాటం వల్లనే ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం తీసుకువచ్చాడని తెలిపారు. కెసిఆర్, రేవంత్ రెడ్డి పేద కుటుంబంలో పుడితే వారి బాధలు తెలుస్తాయని, తాను నిరుపేద కుటుంబంలో పుట్టాను కాబట్టే పేదల సమస్యలు తెలుసునన్నారు. మందకృష్ణ మాదిగ తాను చేసిన పోరాటాల ఫలితంగా నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రసంగం, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీల ప్రసంగాన్ని హాజరైన సభకులకు వినిపించారు. డిసెంబర్ 9 2023న కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా
వికలాంగుల పెన్షన్ పెంచుతామని రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాన్ని మైకు ద్వారా వినిపించారు. ఈ సన్నాహాక సదస్సులో జాతీయ వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి మాట్లాడారు.సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వికలాంగులు, వితంతువులు, వృద్ధులు హాజరయ్యారు. తొలుత మందకృష్ణ మాదికకు స్వాగత్ రెస్టారెంట్ ముందు పెద్ద ఎత్తున వికలాంగులు, వితంతువులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా మండల నాయకులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లొద్దు, కేంద్ర ప్రభుత్వాన్ని అడగండి యూరియా: భూక్య అంజి,



**తల్లాడ/ఆగస్టు30(జర్నలిస్టు వార్త):** తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజి మాట్లాడుతూగణపతి పప్పా మోరియా కావాలయ్యా యూరియా అంటున్నా టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ నాయకుల్లారా యూరియా ఇచ్చేది స్టేట్ గవర్నమెంట్ కాదు సెంట్రల్ గవర్నమెంట్ అది తెలుసుకోవలన్నారు.ముందు కేటీఆర్ కి కావాలా యూరియా లేదా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు కావాలా అన్నారు. యూరియా కళ్ళు తెరిచి చూడండి యూరియా సరఫరా చేసేది కేంద్ర ప్రభుత్వం మీరు సోషల్ మీడియా ఫేమస్ అవటానికి తెలంగాణ రాష్ట్రంలో లేనిపోని చిచ్చులు పెట్టటానికి ముందుంటారయ్యా మీరు. గత ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక ప్రతి గృహానికి200 యూనిట్ల ఉచిత కరెంటు, ప్రతి ఆడపడుచుకు తెలంగాణ రాష్ట్రంలో ఎటు ప్రయాణించాలన్న ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్ గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగినది. గత పది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అని చెప్పి తల్లాడ మండలానికి160 ఇల్లు మాత్రమే ఇచ్చి జనాల మోసం చేసినట్టు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక తల్లాడ మండలానికి సంవత్సరకాలంలో 800 ఇల్లు మంజూరు చేయడమైనది .ఇవన్నీ మీకు కనిపించడం లేదా. కేంద్ర గవర్నమెంట్ తెలంగాణకు ఇవ్వాల్సిన యూరియా లెక్క ప్రకారం ఇచ్చినట్టయితే రైతులకు సకాలంలో అందేవి. దీని గురించి సత్తుపల్లి శాసన సభ్యురాలు అయిన శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు గారితో మాట్లాడడం జరిగినది.ఇవాళ ఈనాడు పేపర్ చూసుకోండి తుమ్మల నాగేశ్వరరావు గారు అనౌన్స్ చేశారు యూరియా వస్తుందని ఎవరు ఏది ఇస్తున్నారు కనీసం ఆలోచన చేసుకొని మాట్లాడాలి నోరు అదుపులో పెట్టుకోండి. భూక్య అంజి అన్నారు

# మరో ఏడుగురు మావోల లొంగుబాటు

ములుగు,**ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు
శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ– సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

# పేరువంచ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు పదవి విరమణ

**-నూతనంగా నిర్మాణం పూర్తి అయినా విజ్ఞాన శాస్త్ర ప్రయోగం శాలని ప్రారంభించారు.**






**కల్లూరు/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండలం పరిధి పేరువంచ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుదర్శన్ రావు పదవి విరమణ వీడ్కోలు సమావేశంను శనివారం పాఠశాలలో ఏర్పాటు చేశారు.
పదవీ విరమణ పొందుతున్న సుదర్శన్ రావు అతని భార్య కళావతి లను పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించిన స్కూల్ ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యండీ మౌలాన మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు.పేరువంచ ఉన్నత పాఠశాలలో రెండు సంవత్సరాలు గా పనిచేసిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు క్రమశిక్షణకు కట్టుబడి,సమయపాలన పాటించి, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించారని అయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు మాట్లాడుతూ విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులకు చదువు పట్ల



ఆసక్తి పెరుగుతుందని అయన పేర్కొన్నారు,పాఠశాల లో నూతనంగా విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాలని నిర్మచుకుని ప్రారంభించుకోవడం జరిగింది, అలాగె స్కూల్ లో కార్యక్రమానికి హాజరు అయినా బిజెపి రాష్ట్ర నాయకులు పోంగులేటి సూధాకర్ రెడ్డి డయాస్ ఏర్పాటు కు సహకరించాలి అని కోరగా వారు వెంటనే స్పందించి డయాస్ ఏర్పాటు చేసారు వారికి నా కృతజ్ఞతలని,అలాగే పూర్వ విద్యార్థిని ఎక్సైజ్ శాఖ సిఐ రాధా చౌరవతో గ్రిల్స్ ఏర్పాటు చెయ్యడం జరిగిందని, అలాగే ఉపాధ్యాయులు సహకారం తో పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం రిజల్ట్ వచ్చేలా కృషి చేశా అని గుర్తు చేసుకుని రిటైర్డ్ తరువాత వచ్చే ప్రధానోపాధ్యాయులు కూడా స్కూల్ విద్యార్థులు,స్కూల్ అభివృద్ధి కి కృషి చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎండీ. మాలాన,సిహెచ్.సోమేశ్వరరావు, వి.శ్రీనివాస రావు,సురేష్ కుమార్, బి రామానాయక్,యం.వి.కే జ్యోతి,యం.మహేష్,
కే. అప్పారావు,వి.సాగర్,జాన్,మధుశ్రీ లతో పాటుగా
పిఆర్టీ పాకాల రమేష్,మండల యూటియఫ్ ఉపాధ్యాయులు, మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు,పేరువంచ గ్రామ పంచాయితీ నాయకులు కీసర మోహన్ రెడ్డీ,పంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు వేడుకలు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్





**నర్సంపేట/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, వరంగల్ జిల్లా క్రీడల %డ% యువజన అధికారిణి శ్రీమతి సత్యవాణి ముఖ్య అదితిగా జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర క్రీడలు మరియు యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆదేశానుసారంగా కళాశాలలో గత వారం రోజుల నుండి విద్యార్థులకు మరియు అధ్యాపకులకు పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. 30వ తేదీ శనివారం నాడు జరిగిన ముగింపు వేడుకల సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా, జిల్లా క్రీడలు %డ% యువజన సర్వీసుల అధికారిణి శ్రీమతి టివిఎల్ సత్యవాణి ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించినప్పుడే నాయకత్వ లక్షణాలు మరియు స్నేహభావం పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పురుషులతో సమానంగా స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈసమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ప్రిన్సిపాల్ శ్రీ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ కాన్ఫిడెన్స్, కమిట్మెంట్, కాన్సంట్రేషన్ లతో నిరంతర సాధన చేస్తే మీరంతా కూడా వివిధ రంగాల్లో ఎదిగేందుకు తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం ఆయా క్రీడాంశాలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ బి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ కమలాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ సంధ్య, డాక్టర్ సోమయ్య, ఎస్.రజిత, డాక్టర్ గాయత్రి, రుద్రాణి, డాక్టర్ బద్రు, డాక్టర్ పూర్ణచందర్, గణేష్, మాధవి, గ్లోరీ ,రాకేష్, నిజాం, సతీశ్ , దివ్య, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బైబిల్ క్లాసులు బోధిస్తున్న టి సి సి రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్





**తల్లాడ/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల పరిధిలోని టిసిసి రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్ ఆధ్వర్యంలో బైబిల్ కాలేజ్ నందు ప్రతి నెలా జరిగే సేవకుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ సేవకులను ఉద్దేశించి మాట్లాడుతూ మనమంతా ఐక్యత కలిగి మంచి మనసుతో ప్రేమ కలిగి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. సేవకులందరు సేవకురాంద్ర తో కలిసి రావాలని సూచనలు ఇచ్చారు. క్రమం తప్పకుండా హాజరైన ప్రతి సేవకుని కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. సేవకులకు మందిర సంబంధమైన చిన్న చిన్న అవసరతలు గుర్తించి సాధ్యమైన మేరకు సహకరిస్తానని వాగ్దానం చేశారు. అనంతరం నూతన కమిటీ ఎంపిక జరిగిన సంగతి అందరికీ విధితమే. మరొక వారం రోజుల తరువాత ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కి అధికార పత్రములను అందించి వారి విధి నిర్వహణ ఏ విధంగా నిర్వర్తించాలో సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ముందుగాజరిగిన సదస్సులో తల్లాడ మండల టిసిసి అధ్యక్షులు తడికమళ్ళ. సాల్మన్ రాజ్ కు రాష్ట్ర కోశాధికారి మేకల ప్రసాద్ చేతుల మీదుగా అధికార పత్రమును అందజేశారు.

# ఆశాస్త్రీయంగా వార్డుల విభజన

**-అధికార పార్టీకి లాభం చేకూరే విధంగా అధికారుల పనితీరు**

**-భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట/ఆగస్టు 30(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపు కోసం వార్డుల విభజన ఆశాస్త్రీయంగా చేపట్టి అధికారుల మీద ఒత్తిడి తెచ్చి అడ్డదారిన గెలవాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ఆరోపించారు. గత ఆరు నెలలుగా ఓటర్ లిస్ట్ సవరణ పేరుతో ఎన్నోసార్లు అధికారులు మీటింగులు పెట్టి సవరణలు చేస్తున్నామని చెప్పి అటువంటి ఏమి చేపట్టకుండా మళ్లీ పార్లమెంటు ఎలక్షన్లో ఉన్న అటువంటి ఓటర్ లిస్టు ఆధారంగా వార్డుల విభజన చేయడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయిన వారిని సైతం ఓటర్ లిస్ట్ లో నుంచి తొలగించకుండా మరియు ఒకే వ్యక్తికి ఒకే వార్డులో రెండు ఓట్లు ఉన్నా కూడా వాటిని కూడా సవరణలు చేయకుండా లిస్టులు విడుదల చేయడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుందని మహేందర్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తప్పులను సరిదిద్దుకొని వార్డులను శాస్త్రీయ పద్ధతిలో విభజన చేయాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జడ సతీష్. మడత రాజేష్. గోరు కంటి అనిల్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి కి వరద కష్టాలు ... కారణాలు ఏమిటో?

**సత్తుపల్లి/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**
రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు సత్తుపల్లి పట్టణం వరద నీటిలో చిక్కుకుంది. అర్బన్ పార్క్ నుంచి వచ్చిన వరద నీరు జి ఎం ఎస్ రోడ్డు మీదగా సిద్ధారం సత్తుపల్లి రోడ్ ని ముంచెత్తుతూ తమ్మిలేరుకు చేరుకుంది. అటు కాకర్లపల్లి రోడ్ లో తామర చెరువు అలుగు పారి గాడిదల వాగు ద్వారా రోడ్డుపైకి వరద వచ్చింది. ఒకవైపు పెద్ద బ్రిడ్జి కట్టిన కూడా బ్రిడ్జి నుండి వరద ప్రవాహం కొనసాగిన కూడా ఎక్కువ స్థాయి లో వచ్చిన వరద రోడ్డుమీద అడుగున్నర పైన ప్రవహించింది. మరోవైపు అయ్యగారి పేట కాకర్లపల్లి దారి మధ్యలో కూడా ఇదే పరిస్థితి. అదే వాన ఇంకొక్క రోజు పడితే సత్తుపల్లి పూర్తిగా వరద నీటిలో చిక్కుకునే అవకాశం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. రెండు




రోజుల కురిసిన వాన వలన రోడ్లపై ప్రవహించిన వరదతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి ఆక్రమణలే కారణమా ...తక్షణం ఈ దిశగా అధికారులు ఆలోచన చేసి సత్తుపల్లి కి భవిష్యత్ లో వరద ముప్పు తొలిగేలా చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికలపై ఎంపిడిఒ అఖిలపక్ష సమావేశం.

**స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి భయంతోనే అఖిలపక్ష సమావేశానికి అధికార పార్టీ నాయకుల గైర్హాజర్.**

**బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు,**

**వేలేరు/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త ):** త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వేలేరు మండలంలోని వివిధ పార్టీల అఖిలపక్షాల నాయకులతో శనివారం వేలేరు మండలకేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసంధర్బంగా ఎంపిడిఒ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో మండలంలోని వివిధగ్రామాలలో వార్డు వారిగా ఓటరు లిస్టుల జాబితాను ప్రదర్శించడం జరిగిందని ఎవరైనా తమకు సంబందించిన వ్యక్తులయొక్క ఓటు హక్కు రానియెడల ఎంపిడిఒ కార్యాలయంలో తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య, సిపిఐఎం కార్యదర్శి వేల్పుల రవి, బిజెపి మండల అధ్యక్షుడు కాత్రేవుల రాజుయాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు పాల్గొన్నారు.



ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న తో అఖిలపక్షం సమావేశం

**స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకుల గైర్హాజర్,**

బిర్ఎస్ పార్టీ మండల ఇంచార్డ్ ఇట్టబోయిన భూపతిరాజుత్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ ఓటమిపాలవుతోందని అందుకే మండలంలోని ఎంపిపీ కార్యాలయంలో జరిగిన అఖిలపక్షాల సమావేశానికి హాజరు కాలేదని



బిఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన

బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలుపరచకపోవడంతో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని నేడు రైతులు వ్యవసాయంలో ఎరువులకోసం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నందున స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధిచెబుతారని తెలిపారు.

# తాటికొండలో వినాయకులను దర్శించుకున్న మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త):**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తాటికొండలో ఏర్పాటు చేసిన అన్ని వినాయకులను మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శనివారం రోజున ప్రత్యేక దర్శనం చేసుకుని, ప్రతి వినాయకునికి 2 వేల నుండి 5 వేల వరకు చందా రూపంలో డబ్బులు అందజేశారు.అదేవిధంగా శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివాలయంలో వినాయకుడి మండపంనందు మహాగణపతినీ మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి,మాజీవైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి దర్శించుకుని చందా రూపంలో 5 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా గణపతి మండప నిర్వాహకు వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో చల్ల ఉమా సుధీర్ రెడ్డిని, చల్లా సుధీర్ రెడ్డిని శాలవలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మిద్దాం -నెక్కొండ మండల అభివృద్ధి అధికారి వడ్లూరి ప్రవీణ్ కుమార్**

**వరంగల్ బ్యూరో/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామంలోని ఎస్సి కాలనీలో పంచాయతీ సెక్రెటరీ పి నరేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల అభివృద్ధి అధికారి వడ్లూరి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలవాలని, అంబేద్కర్ కళ్ళగన్న సమాజం కోసం, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేయాలని, అసమానతలను తొలగించాలని,సమ సమాజ నిర్మాణం కోసం సమాజాన్ని చైతన్య పరచాలని, ఆర్థిక, రాజకీయ,సామాజిక అభివృద్ధిలో ముందుండాలన్నారు, ప్రజల వద్ద నుండి వచ్చిన




వినతులను స్వీకరించి తగిన పరిష్కారం చేస్తామన్నారు అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగింది, ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పల్ల కొండ రవి, వరంగల్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె హేమలత, ఏపీఎం ఆర్ కిరణ్




కుమార్, హెచ్ డబ్ల్యు ఓ ఎన్ రాజేంద్రప్రసాద్, ఆర్ ఐ హెచ్ నరేందర్, ఏ ఈ ఓ ఎన్ కిరణ్మాయి, సిసి ఆర్ రవీందర్, హెచ్ఎం ఎం వీరన్న, జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్, సి ఎ ఎన్ వాణి, రేషన్ డీలర్ నరసింహారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది మంద ఉపేందర్, తేజావత్ మోహన్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కార్మికుల ఆగ్రహం - మా శక్తి చూపిస్తాం





హనుమకొండ/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త):
ప్రభుత్వం నిర్లక్ష్యం, సమస్యలు పట్టించుకోకపోవడం%ూ% చివరికి భవన నిర్మాణ కార్మికుల ఆగ్రహాన్ని రగిలించింది. వినతిపత్రాలు సమర్పించి వారం గడిచినా ఒక్క నిర్ణయం లేకపోవడంతో కార్మిక సంఘాలు మండిపోతున్నాయి. "మా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర నడిబొడ్డునే రాస్తారోకోలు, ధర్నాలు చేసి మా శక్తి ఏంటో నిరూపిస్తాం" అని గర్జించాయి.రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ %-% "కలెక్టర్లు వినతులను పంపించామని చెప్పినా ఫలితం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలకైనా పలుమార్లు విన్నవించుకున్నాం. కానీ ఒక్క స్పందన లేదు. అసెంబ్లీ సమావేశాల్లో మా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టకపోతే ఇక మాకు తప్పదనే పరిస్థితి వస్తుంది" అని స్పష్టం చేశారు.
అతను కార్మికుల తరపున ప్రభుత్వం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లను వివరించారు. 55 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక కార్డు శాశ్వతం చేయాలని, ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి పది లక్షల ఆర్థిక సాయం, సహజ మరణం చెందిన వారికి రెండు లక్షల సాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా కార్మిక సంఘ ప్రతినిధినే నియమించాలని, అభివృద్ధి కోసం కార్మికులకు పది లక్షల లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు.
"ముఖ్యమంత్రి గారైనా, కార్మికశాఖ మంత్రిగారైనా వెంటనే స్పందించి అధికారిక ప్రకటన చేయాలి. లేకపోతే రాజధాని హైదరాబాద్‌లోనే మా శక్తిని నిరూపించాల్సి వస్తుంది" అని మహేందర్ గట్టిగా హెచ్చరించారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**స్టేషన్ ఘన్పూర్/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలను సద్వినియో గం చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాల ని స్టేషన్ ఘన్పూర్ ఎంపీడీవో విజయశ్రీ,డీపీఎం సతీష్ అన్నారు. పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో స్వర్ణ విజయం మండల సమాఖ్య స్టేషన్ ఘనపూర్ 18 వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు బేతి మంజుల అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో విజయ శ్రీ, ఎస్ ఐ పిట్ట రాజేష్, బిపిఎం సతీష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను మహిళల సద్వినియోగం చేసుకోవాలని, మహిళా అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, మహిళ సంఘాల్లో ఉన్న సభ్యులు మహిళా గ్రూపుల ద్వారా ఇచ్చే లోన్ల ద్వారా ఏదో ఒక వ్యాపారం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సమావేశంలో మండల సమైక్య కార్యదర్శి సునీత, కోశాధికారి లక్ష్మి, ఎస్ఐ రాజేష్, ఏపీఎం ప్రసాద్ రావు,సీసీలు రజిని,ఉమా,అకౌంటెంట్ మంజు, ఆపరేటర్ గాండ్ల మహేందర్, వివో ఏలు శ్రీ లక్ష్మి, సుమతి, జయశ్రీ, హైమావతి, వీవో అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో సవరణ చేయాలి


## టీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి



కొత్తపల్లి గ్రామములో ఓటర్ లిస్ట్ లను పరిశీలిస్తున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు



దమ్మన్నపేట గ్రామంలో ఓటర్ లిస్ట్ లను పరిశీలిస్తున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు



రామావరం గ్రామం లో పంచాయతీ ఆఫీస్ లో ఓటర్ జాబితా వెరిఫికేషన్ చేస్తున్న టీ ఆర్ ఎస్ నాయకులు



ల్యాబర్తి గ్రామంలో ఓటర్ లిస్ట్ పరిశీలించిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు

**వర్ధన్నపేట/ఆగస్టు30(జర్నలిస్ట్ వార్త):** స్థానిక ఎన్నికల కోసం విడుదల చేసిన ఓటర్ల లిస్టు ల్లో చాలమేరాకు తప్పుగా ఉన్నాయని వెంటనే సవరణ చెయ్యాలని టీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం లోని ప్రతి గ్రామంలో ఉన్న టిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఓటర్ లిస్టు పరిశీలించడం జరిగింది అన్నారు. మృతి చెందిన వారి పేర్లు ఓటర్ జాబితాలోనుండి తొలగించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరొక గ్రామంలోనైతే ఒకరి పేరే రెండు చోట్ల రావడం జరిగిందన్నారు. ఓటర్ లిస్టులో ఒకరి పేరు ఒకే వార్డులో ఉండాలని రెండు సార్లుగా ఓటర్ లిస్ట్ లో ఉండకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఓటర్లు లిస్టులో తప్పుల తడాఖా లేకుండా సరిచూసుకోవాలని సూచించారు.ఓటర్ లిస్ట్ పరిశీలించిన వారిలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయలు సురేష్, బిర్రు సమ్మయ్య, ఇలాంటి గ్రామ పార్టీ నాయకులు కవి రాజు, బండౌవుత పురం మాజీ ఎంపీటీసీ సురేష్, అన్ని గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



నల్లబెల్లి గ్రామంలో ఓటర్ లిస్టులను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు.



చెన్నారం గ్రామంలో ఓటర్ లిస్టులను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు.



బండౌతపురంలో ఓటర్ లిస్ట్ పరిశీలిస్తున్న టీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు



ఇల్లంద గ్రామంలో ఓటర్ లిస్టులను పసిలిస్తున్న టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.


# ఐఎన్టియుసి సీనియర్ నాయకుడు మొహమ్మద్ ఫయాజ్ జన్మదిన వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ సహాయ గణాంక అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ సాదా సీదాగా ఉండే సామాన్యుడు,ఒకే ఒక్కడు, ఆపద్భాందవుడు, న్యాయ కోవిదుడు ఐఎన్టియుసి సీనియర్ నాయకుడు మొహమ్మద్ ఫయాజ్ జన్మదిన వేడుకలు తోటి మిత్రు లతో కలిసి శనివారం ఘనంగా జరుపుకున్నారు. మొహమ్మద్ ఫయాజ్ వాస్తవంగా చెప్పాలంటే అతడు నిరాడంబరు డు,ఒక సామాన్య వ్యక్తిగానే ఉండటం అతని దినచర్య కానీ,ఎంతోమంది ఉద్యోగులకు అతడు ఆదర్శప్రాయు డు అని, ఎవరికి తెలియని మేథస్సు అతని సొంతం, అతడో న్యాయ కోవిదుడు ఎంతోమంది అతని వద్దకు న్యాయ సలహా కోసం వచ్చే వారే ఎంతటి క్లిష్టమైన సమస్యనైనా సునాయాసంగా పరిష్కరించే అపర మేధావి అతను నిశ్శబ్దంగా తనపని తాను చేస్తూ ఎన్నో ఏళ్లుగా ఎన్నో అవార్డులు తన సొంతం చేసుకున్న ఉత్తముడు అని తోటి మిత్రులు తెలిపారు. మొహమ్మద్ ఫయాజ్ నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన వ్యక్తి అతని క్రమశిక్షణను చూసి ఎంతో మంది ఉన్నతఅధికారులు మెచ్చుకున్న దాఖలాలు ఉన్నాయ ని,అయినాకూడా ఏనాడు ప్రగల్భాలు పలకడని ఎన్నో ఉన్నత పదవులు వచ్చినా సున్నితంగా తిరస్కరించి ఐ ఎన్ టి ఏ సి 327 యూనియన్ డివిజన్ సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ తోనే సరిపెట్టుకొని ఒక సామాన్యు నిగానే ఉండే అతని సేవలను గుర్తించిన ప్రభుత్వం ఐఎన్టియుసి పితామహుడు, రాజ్యసభ సభ్యుడు నీలం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మేడే నాడు శ్రమశక్తి అవార్డుతో సత్కరించారని అన్నారు.ఈ జన్మదిన కార్యక్రమంలో ఎఎఓ,ఇఆర్ఓ రమేష్, జెఎఓ జనార్ధన్, అర్చన, మోహన్, ఐఎన్టియుసి327 రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేశ్,డివిజన్ అధ్యక్షుడు ఒడ్డేపల్లి యాదగిరి,కార్యదర్శి రాజ్ కుమార్,లైన్మెన్ వాసం శ్రీధర్,అన్వర్ పాషా,సుధాకర్,ఉబ్బెని వెంకట స్వామి, ఆర్టిజన్ సరిత,అలెక్స్ తదితరులు పాల్గొన్నా రు.

# చెరువేనా.. చెత్త చెరువా?

## వడ్డెపల్లి చెరువు దుస్థితిపై సందర్శకుల ఆగ్రహం





**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 30(జర్నలిస్ట్ వార్త):**
నగర నడిబొడ్డున విరాజిల్లుతున్న వడ్డెపల్లి చెరువు ప్రస్తుతం చెత్త చెదారాల కేంద్రంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. చెరువులో చెత్త వేస్తే రూ.5,000 జరిమానా విధిస్తామని మున్సిపల్ అధికారులు స్పష్టమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా%ూ% అదే బోర్డుల పక్కనే చెత్తను పారబోసే నిర్లక్ష్యం ఆపాలనే ప్రయత్నమే కనబడటం లేదు.
ప్రతిరోజూ చెరువు కట్టపైకి వందలాది మంది ప్రజలు, సందర్శకులు వస్తుంటారు. పరిశుభ్రంగా ఉండాల్సిన ప్రదేశం చెత్తకుప్పగా మారడంతో, "ఇదేనా అభివృద్ధి? అధికారులు ఉన్నారా? నాయకులు పట్టించుకోవడంలేదా?" అని ప్రశ్నిస్తున్నారు. చెరువులో నుంచి వ్యాపిస్తున్న దుర్వాసనతో అక్కడికి వెళ్లే వారికి మతిపోతుంది.

### త్రాగునీటికి మూలం.. కానీ కలుషితం!

ఈ చెరువు నీటిని శుద్ధి చేసి వరంగల్ నగరానికి త్రాగునీటిగా సరఫరా చేస్తున్నారు. ప్రజల జీవనానికి ఇంత కీలకమైన నీటి వనరును నిర్లక్ష్యం చేస్తూ చెత్త డంప్‌యార్డ్‌గా మారిపోనివ్వడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. పర్యాటకుల సంఖ్య కూడా ఇక్కడ గణనీయంగా ఉంటుంది. దూరదూరాల నుంచి వచ్చే వారు చెరువును చూశాక నిరాశతో వెళ్లిపోతున్నారు.

### నాయకులు, అధికారులు ఎక్కడ?

"చెరువు అంత నాశనం అవుతున్నా చూడని మున్సిపల్ అధికారులు ఉన్నారా? ప్రజల ఆరోగ్యం, నగర ప్రతిష్ట గురించి ఆలోచించే నాయకులు ఉన్నారా?" అని సందర్శకులు, పట్టణ వాసులు మండిపడుతున్నారు. చెత్తను పారేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువును వెంటనే శుభ్రం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### అభివృద్ధి అవసరం

నగర నడిబొడ్డున ఉండే ఈ చెరువు అందాన్ని మరింత పెంచేలా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పార్కులు, లైటింగ్, సదుపాయాలు కల్పిస్తే పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. చెత్త చెదారం మాయం చేసి, శుభ్రతతో చెరువును సంరక్షిస్తే వరంగల్‌కు ఒక మణిగా నిలుస్తుందనే నమ్మకం ఉంది.

# అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

## ... మండల విద్యాధికారి కొమురయ్య

## ... ఉపాధ్యాయురాలు రుద్రమదేవికి ఘన సన్మానం

**స్టేషన్ ఘన్పూర్/ఆగస్టు30 (జర్నలిస్ట్ వార్త ):**
అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్ప దని మండల విద్యాధికారి కొమురయ్య అన్నారు.మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో శనివా రం సంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుద్రమదేవి ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథిగాహాజరైన ఎంఈఓ కొమురయ్య మాట్లాడుతూ రుద్రమదేవి తమ 39 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో వేలాది విద్యార్థు లకు విద్యాబోధన చేసి వారి అభ్యున్నతికి కృషి చేశార ని,వారి కృషి ఫలితంగా ఎందరో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వివిధ హోదాలలో స్థిరపడ్డారని,వారి సేవ భావం, ప్రతిభ,విద్యాబోధన లో వైవిధ్యంతో సహ చర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియా డారు.ఈసందర్భంగా ఎస్డీఎల్సీ మాజీ డైరెక్టర్ ఎర్రగట్టు స్వామి, వాగ్దేవి విద్యా సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి పాల్గొని రుద్రమదేవి సేవలను ప్రశంసిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ఎంఈఓ కొముర య్య, మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంజుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,వివిధపాఠశాలల ఉపాధ్యాయు లు అందరూ కలిసి ఉద్యోగవిరమణ పొందిన సాంఘిక శాస్త్రఉపాధ్యాయురాలు రుద్రమదేవి సుదర్శన్ దంప తులను శాలువాలతో,పూలమాలలతో ఘనంగాసన్మా నించారు. కార్యక్రమ సమన్వయకర్తగా లింగమూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బేతి మంజుల, స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రఘు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పూర్వ ప్రధానోపాధ్యాయుడు కౌడ రాజేందర్,ఉపాధ్యా యులు రుద్ర, రంజిత్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, శ్రీనివాస్, మురళి, సలావుద్దీన్, అనసూయ, కృపమ్మ, సోమేశ్వరి, ఐలోని రవి, సువర్ణ, జగదీశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

